# వాస్తవం

సోమవారం 18.05.2026

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- జర్నలిస్టులు నిజనిర్ధారణ వార్తలనే నివేదించాలి
- త్వరలోనే జర్నలిస్టుల ఇంటి స్థలాలపై సీఎంప్రకటన
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**వాస్తవం : హనుమకొండ**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.హనుమకొండ లోని ఆదర్శ లా కాలేజీలో ఆదివారం జర్నలిస్టుల సంక్షేమ సంఘం(జే ఎస్ ఎస్. రిజిస్టర్ నెంబర్ 914/2015) రాష్ట్ర ప్రథమ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ..జర్నలిస్టులు వార్తలు రాసేముందు క్షేత్ర స్థాయిలో పరిస్థితులను నిర్ధారణ చేసుకొని వార్తలను నివేదించాలి అని సూచించారు. హనుమకొండలో జర్నలిస్టుల విషయంపై ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలిపారు. హైదరాబాదులో జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే చర్చించారని వివరించారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంలో త్వరలోనే ముఖ్యమంత్రి ప్రకటన చేస్తారని చెప్పారు.విలేకరులు సమాచార లోపంతో హైలెట్ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ నాయకుని పై, అధికారిపై వార్తలు రాయడం వల్ల ఎదుటివారి క్యారెక్టర్లు దెబ్బ తినడంతో పాటు మనోభావాలు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు వాస్తవాలను సేకరించి వార్తలు రాయడం వల్ల విలేకరులకు మంచి పేరు వస్తుందని,





దానివల్ల సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో గాని, రాష్ట్రవ్యాప్తంగా గాని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలోను..సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయడంలో తన వంతు పాత్ర ఉంటుందని అన్నారు. హనుమకొండలో జర్నలిస్టులకు అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు.

జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సంఘం ద్వారా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిజమైన జర్నలిస్టుకు అక్రిడేషన్ అవసరం లేదని, సంస్థ జారీ చేసే గుర్తింపు కార్డు ఉంటే చాలని తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర, జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగంటి రాజు మాట్లాడారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూటంకి ప్రభాకర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి చాగంటి మంజుల, రాష్ట్ర కార్యదర్శి సూరపాక రాజు, జర్నలిస్టుల సంక్షేమ సంఘం తరపున లీగల్ అడ్వైజర్ రాచకొండ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఆదిల్, పోశాల బిక్షపతి గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసుల శ్రీనివాస్, వడ్లకొండ అనిల్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు నరేష్, కిరణ్, సురాసిరాజు , బండారి రాజు, బాలాజీ నాయక్ అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కేంద్రమంత్రిగా కొనసాగడం దేశానికే అవమానం

## కేటీఆర్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో కేటీఆర్ ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని ఆరోపించారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని కేటీఆర్ విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ని మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని కేటీఆర్ అనుమానం వ్యక్తంచేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు తొమ్మిది రోజులపాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికేగాక దేశానికే అవమానమని మండిపడ్డారు.



తెలంగాణ సమాచారం

# కళ్ళకల్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా విద్య విజయోత్సవ దినోత్సవం

**ముఖ్యఅతిథిగా సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్**

**వాస్తవం : మనోహరాబాద్**

మనోహరాబాద్ మండలంలోని మేజర్గ్రామపంచాయతీ కళ్ళకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 11-05-2026 నుండి 17-05-2026 వరకు నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమంలో చివరి రోజును ఆదివారం"విద్యా విజయోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు,ఈ సందర్భంగా ఎస్ఎస్సీ పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులనుప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఏఏపీసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మొత్తం 11 మంది విద్యార్థులు అరుదైన ఘనత సాధించారు.వారిలో కవల సోదరీమణులు కుమారి సృజన 557 మార్కులతో మొదటి స్థానం,కుమారి సంజన 549 మార్కులతో రెండవ స్థానం సాధించి పాఠశాలకు విశేష కీర్తి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజు గౌడ్,ఉపసర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్,వార్డు సభ్యులు కనిగిరి అనసూయ కృష్ణ,బంటు కవిత శ్రీశైలం,నవీన సత్యనారాయణ,సురేష్,ఏఏపీసీ చైర్పర్సన్ ఖైరున్నిసా లు హాజరై విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన కవల సోదరీమణులు పాఠశాలలో మొదటి రెండు స్థానాలు సాధించడం ఎంతో ఆశ్చర్యం,ఆనందాన్ని కలిగించిందన్నారు.పాఠశాల పునఃప్రారంభ దినోత్సవాన్ని ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, పాఠశాల ఆవరణను వివాహ వేడుకలా అలంకరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం జూలై 2026లో పదవీ విరమణ పొందనున్న గణిత ఉపాధ్యాయులు ఎం.నాగిరెడ్డి నిప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. 13 సంవత్సరాలకు పైగా అదే పాఠశాలలో అంకితభావంతో సేవలను అందించారని పేర్కొన్నారు.అలాగే ఈ నెలలో బదిలీపై వెళ్తున్న ఆఫీస్ సబార్డినేట్ రాకేష్ ని కూడా ఘనంగా సన్మానించారు.వీరిద్దరూ పాఠశాలకు 100 శాతం ఎస్ఎస్సీ ఫలితాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.అనంతరం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం.హరికృష్ణ మాట్లాడుతూ,420కు పైగా విద్యార్థుల బలం కలిగి పీఎం శ్రీ గుర్తింపు పొందిన పాఠశాల అయినప్పటికీ, ఇప్పటివరకు జూనియర్ అసిస్టెంట్ మరియు రికార్డ్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు కాలేదని తెలిపారు.ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి 2026-27 విద్యా సంవత్సరంలో ఆ పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయించేలా కృషి చేయాలని ప్రజాప్రతినిధులను కోరారు.దీనికి స్పందించిన సర్పంచ్ సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు..





# త్వరితగతిన ధాన్యం తరలించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అన్ లోడింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు ఆదివారం పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు.లారీల ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాల సంఖ్య పెంచాలని,ధాన్యానికి అనుగుణంగా సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లోని





ఏఎంసీ గోదాములో ధాన్యం అన్ లోడింగ్ చేస్తుండగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఏ ఏ మండలాల నుంచి ధాన్యం వస్తుందో ఆరా తీశారు. హమాలీల సంఖ్యను పెంచి.. వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు,మేనేజర్ నరసింహ,జిల్లా సహకార అధికారి రామకృష్ణ,తహసీల్దార్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ప్రమాదంకరంగా ఉన్న వైర్లను వెంటనే సరి చేయాలి

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట నారాయణపురం గ్రామంలో.మండలంలో ప్రమాదకరంగా మారిన నారాయణపురం త్రిపిస్ వైర్లు లూజు కలెక్షన్లతో కిందికి వేలాడుతున్నాయి ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడితే లాభం లేదు వెంటనే సంబంధించిన అధికారులు ఏవి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోగలరు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి గొర్రెలు మేకలు బర్లు నేతలకు పోయే ప్రమాదం ఉంది ప్రమాదవశాత్తుగా చనిపోతే లక్షల నష్టం జరుగుతుంది కావున వెంటనే ఎలక్ట్రికల్ లైన్మెన్లు స్పందించి వెంటనే వైర్లను క్లియర్ చేయగలరని రైతులు కోరుకుంటున్నారు.



## రహదారి నిర్మాణ పనులలో ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలి





**వాస్తవం : చిగురుమామిడి**

కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. హుస్నాబాద్,కొండాపూర్,సుందరగిరి చిగురుమామిడి గ్రామాల వరకు రహదారి నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతుండగా పాత రహదారి కల్వర్టులను మార్గ మధ్యలో నుండి తీసివేయకుండా అలాగే ఉంచుతూ రోడ్డు నిర్మాణ పనులను నిర్వహిస్తున్నారు.దీంతో దగ్గరకు వచ్చే వరకు అవ్వి ఏర్పడం లేదు పైగా విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ సిబ్బంది రోడ్డు పక్కనే వేసి కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులను లేదా రేడియం స్టిక్కర్ గుర్తులను వాహనదారులకు ఏర్పడే విధంగా ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు ఎలా సంభవిస్తాయోనని వాహనదారులు,ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైన సంబదిత ఆర్అండ్ బి,పోలీసు శాఖ అధికారులు రహదారి నిర్మాణ పనులు జరుగుతుండగా ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేయించాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు.

### చార్వాక వృద్ధుల ఆశ్రమ స్థలంలో

# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టవద్దు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చార్వాక వృద్ధుల ఆశ్రమ స్థలంలో విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మిచాలని చేస్తున్న ప్రయత్నాన్ని విరమించాలని, వేరే ప్రాంతంలోకి మార్చాలని చార్వాక వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దప్పుల అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. చార్వాక వృద్ధుల ఆశ్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే వృద్ధులకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని, వెంటనే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విరమించుకోవాలని కోరారు. అభివృద్ధికి చార్యాక ట్రస్ట్ అడ్డు కాదని, గ్రామపంచాయతీ తీర్మానం చేసిన స్థలంలో సబ్ స్టేషన్ నిర్మించాలన్నారు.సబ్ స్టేషన్ నిర్మాణానికి ఇతర ప్రాంతంలో స్థలం ఉందని గ్రామ పంచాయతీ కూడా ఇతర ప్రభుత్వ స్థలంలో సబ్ స్టేషన్ నిర్మించడానికి సిద్ధంగా ఉందని,ఈ విషయాన్ని ఎమ్మెల్యే గమనించాలన్నారు. గత ఎమ్మెల్యే రమేష్ బాబు వృద్ధుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో చార్వక వృద్ధుల సంఘం నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బొంత అశోక్ రావు,జలగం కిషన్ రావు,వాసం నారాయణ, గడ్డం ఉపేందర్ రెడ్డి, ఇందూరి హన్మాండ్లు, కొట్టె లింగయ్య,గొట్టె శంకరయ్య,ఎర్రం ఆశన్న,దయ్యాల కమలాకర్,రాగుట్ల నరేష్,ఎల్లల గంగారెడ్డి, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆదేశాలు

### క్షేత్ర స్థాయిలో సందర్శించిన అధికారులు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీలోని కిషన్ దాస్ పేటలో గల వైకుంఠధామం అదేవిధంగా పద్మశాలి సంఘం వైకుంఠధామాన్ని ఆదివారం స్థానిక విద్యుత్ అధికారులు సందర్శించారు. శనివారం ఇట్టి వైకుంఠధామలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎన్ పి డి సి ఎల్ ఎస్ ఈ వేణుమాధవ్ ను స్థానిక మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు వనం రమేష్‌లు వెళ్లి ఎంపీడీసీఎల్ ఎస్ ఈ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎస్ ఈ ఆదేశాల మేరకు కిషన్ దాస్ పేట స్మశాన వాటికను,పద్మశాలి సేవా సంఘం స్మశాన వాటికను ఎన్ పి డి సి ఎల్ లైన్ మెన్ లక్ష్మి రాజం,హెల్పర్లు దాసు, వెంకటేష్ లు సందర్శించి స్మశాన వాటికలకు అవసరమగు విద్యుత్ స్థంబాలు గురించి అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వనం రమేష్,దోమల భాస్కర్,పెద్దవేణి భాస్కర్,బింగి రమేష్,ఎం డి సల్మాన్,ఒగ్గు శివ కుమార్ తదితరులుఉన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకు ప్రశంస పత్రాలు



వాస్తవం : వేములవాడ

2025- 26 విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 90 శాతం పైగా హాజరు నమోదు సాధించిన ప్రభుత్వ పాఠశాలలకు ప్రశంస పత్రాలు అందజేశారు.వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, రుద్రవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత లకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లచే జిల్లా కలెక్టరెట్‌లో ప్రశంస పత్రాలు బహుకరించారు.

# ఇంటింటా జనగణన సర్వే వేగవంతం

### సరైన వివరాలు నమోదు చేయించుకోవాలి



వాస్తవం: మద్దూరు

మద్దూరు మండలంలో ఇంటింటా జనగణన సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. ఎన్యుమరేటర్లు గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యుల పేర్లు, వయస్సు, విద్య,వృత్తి,తదితర వివరాలను నమోదు చేస్తున్నారు . జనగణన వివరాలు ప్రజలంతా ఎన్యుమరేటర్లకు సహకరించి సరైన సమాచారం అందించాలని కోరారు. సర్వే సమయంలో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

### జర్నలిస్ట్ సంక్షేమ సంఘంజె ఎస్ ఎస్ )

# ములుగు జిల్లా అధ్యక్షులుగా గాదె రమేష్



వాస్తవం : ములుగు

హనుమకొండ లోని ఆదర్శ లా కాలేజీ జరిగిన జె ఎస్ ఎస్ రాష్ట్ర ప్రథమ సదస్సు లో గాదె రమేష్ ను ములుగు జిల్లా జె ఎస్ ఎస్ అధ్యక్షులు గా జె ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణా రెడ్డి అదేశలా అనుసారం రాష్ట్ర అధ్యక్షులు టి శ్రీనివాస్, గాదె రమేష్ ములుగు జిల్లా అధ్యక్షులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా గాదె రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రధానకార్యదర్శిగా అనిల్, ఉపాధ్యక్షులు కె సురేష్, కోశాధికారి రాజేందర్, కార్యదర్శి సునీల్

### కోడెను ఇప్పుక పోయిన

# గుర్తు తెలియని దుండగులు



వాస్తవం : మోత్కూరు

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఆఫీస్ ఏరియాలో రైతు తొట్ల అంజయ్యకు చెందిన 70 వేల విలువచేసే కోడె ను ఇప్పుక పోయిన గుర్తు తెలియని దుండగులు.పిర్యాదుచేసిన రైతు. తొట్ల అంజయ్య యాదవ్ సంఘటన స్థలంలో విచారణ చేపట్టిన పోలీసులు






# విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బివిద్యా వారోత్సవాలు ముగింపు**

**ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం**

**తక్కువ సెలవులు తీసుకున్న టీచర్లకు సన్మానం**

**ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకుసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 నుంచి 17 వరకు విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన. వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్సలో రాణించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు,సర్టిఫికెట్లు అందజేసి..అభినందించారు.పదోతరగతి,ఇంటర్‌లో మొత్తం 11 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా, లక్ష రూపాయలు ప్రోత్సాహం కింద అందజేశారు.బడికి తక్కువ సెలవులు తీసుకుని హాజరైన టీచర్ లను సన్మానించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. సమ్మర్ క్యాంపులు ప్రారంభించామని, 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు.ఇటీవల సర్పంచులకు కూడా విద్యా ప్రాధాన్యం పై వివరించారు.విద్యార్థుల తల్లితండ్రుల నమ్మకాన్ని పెంపొందించేలా.. కార్పొరేట్ కు దీటుగా బోధన, వసతులు ప్రభుత్వం దృష్టి పెడుతుందని తెలిపారు.మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సన్మానిస్తున్నామని తెలిపారు.10వేల టీచర్ పోస్టులు ప్రభుత్వం భర్తీ చేసిందని,బదిలీలు, ప్రమోషన్ లు కల్పిస్తుందని వెల్లడించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లు మంజూరు చేసి.. విద్యాభివృద్ధి, ప్రత్యేక అంశాల్లో విద్యార్థులు, యువతకు శిక్షణ ఇస్తుందని తెలిపారు.తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని వివరించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరుట్లలో డే స్కాలర్ విధానంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఆయా స్కూళ్ళలో అడ్మిషన్లకు పోటీ పెరిగిందని గుర్తు చేశారు. ఆ స్కూళ్లో పిల్లలకు టిఫిన్, భోజనం, ఈవెనింగ్ స్నాక్స్ ఇస్తూ.. బస్సుల్లో తరలిస్తున్నారని తెలిపారు. మంచి వాతావరణంలో స్కూల్స్ ఉన్నాయని, డ్రాప్ ఔట్లు ఉండవని వివరించారు. బడ్జెట్లో విద్య కోసం 15 శాతం ఇస్తామని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12 వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. వివిధ అంశాలపై సర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి






తాము ఎక్కడి నుంచి వచ్చినా పూర్తి స్థాయిలో తమ సామర్థ్యం వినియోగించుకున్న వారు మంచి స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. ఏదైనా ఒక రంగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల వివరాలతో ఫ్లెక్సీలు రూపొందించి..విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయాలనిసూచించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ఎంతో ప్రతిభ ఉన్న టీచర్లు, మంచి వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యా శాఖ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో సైన్స్ ల్యాబ్ లు, అదనపు తరగతులు, ఇంకుడు గుంతలు ప్రారంభించామని, విద్యార్థులకు రెమెడీయల్ తరగతులు నిర్వహించామని,గ్రంథాలయ దినోత్సవం,సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడ్డాయని, పిల్లలు ఎన్నో అంశాల్లో తమ ప్రతిభ చూపారని తెలిపారు. విద్యార్థులు దిన పత్రికలు, పుస్తకాలు చదవాలని సూచించారు. దీంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన వస్తుందని వివరించారు. ఈ అలవాటు భవిష్యత్తు జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.టైం టేబుల్ ప్రకారం ప్రతి పాఠ్యాంశం చదవాలని సూచించారు. సిలబస్ పూర్తి చేసి.. పరీక్షలకు ముందు మరోసారి చదవాలని పేర్కొన్నారు. గత ప్రశ్న పత్రాలకు జవాబులు రాయాలి.. చదవాలని సూచించారు. పిల్లలను తల్లితండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, వివిధ మండలాల ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# థామస్ లైట్ ప్రారంభానికి అడ్డంకులు

**ప్రజల్లో ఆగ్రహం**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గత కొద్దిరోజులుగా హార్టింగ్ సమస్యతో పనిచేయకుండా ఉన్న థామస్ లైట్ ను గ్రామపంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేసి తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నించగా,కొంతమంది వ్యాపారస్తులు అడ్డుకుంటున్నట్లు సమాచారం.సుమారు 20 రోజుల క్రితం రోడ్డును క్లియర్ చేసి, నూతన కేబుల్ లైన్ ఏర్పాటు చేసి లైట్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టిన గ్రామపంచాయతీపై కొంతమంది వ్యాపారస్తులు తిరగబడినట్లు తెలిసింది. గత 8 సంవత్సరాలుగా నిరంతరం వెలుగుతున్న ఈ హైమాస్ట్ లైట్‌ను ఇప్పుడు ఎందుకు ఆన్ చేస్తారని గ్రామపంచాయతీ సిబ్బందిని బెదిరించినట్లు స్థానికులు చెబుతున్నారు.అంతేకాకుండా, సర్పంచ్ నర్సింలుకు ఫోన్ చేసి “లైట్ వేస్తే బాగుండదు” అంటూ హెచ్చరించారనే వార్తలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. “ఇది ఎవరి ఇంటి ముందు వ్యక్తిగత స్థలం కాదు.. ప్రధాన రహదారిపై ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లైట్” అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో చాలా మంది తమ ఇళ్ల ముందు కూడా లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీకి వినతిపత్రాలు ఇస్తుంటే, ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉన్న లైట్‌ను కావాలనే అడ్డుకోవడం సరైంది కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ప్రత్యేకంగా రాత్రి వేళల్లో మహిళలు, ప్రయాణికులు బస్సు దిగి ఇంటికి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చీకటి కారణంగా భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “ఏదైనా అనర్థం జరిగితే దానికి



బాధ్యత ఎవరు వహిస్తారు”అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించి, సంబంధిత వ్యాపారస్తులతో చర్చించి థామస్ లైట్‌ను తక్షణమే ప్రారంభించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# లింగాపూర్ ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన సీఐ,ఎస్ఐ



వాస్తవం : దూల్మిట్ట

మండలంలోని లింగాపూర్ గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల సీఐ బి.రమేష్ నాయక్,మద్దూర్ ఎస్ఐ అసిఫ్ సందర్శించారు. కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు,లారీల రవాణా,హమాలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, స్థానిక రైతులు పాల్గొన్నారు. ధాన్యం తూకం, తేమ శాతం, గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి అంశాలపై రైతులతో చర్చించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సీఐ రమేష్ నాయక్ సూచించారు.లారీలు సకాలంలో రాకపోవడం వల్ల ధాన్యం నిల్వలకు ఇబ్బంది అవుతోందని రైతులు సిఐ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను వెంటనే పరిష్కరించి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని అధికారులు సంబంధిత శాఖలకు ఆదేశించారు.

# పెట్రోల్ డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడం అన్యాయం



వాస్తవం :ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం అన్యాయమని ఆదివారం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలను 3 రూపాయల 40 పైసలు చొప్పున పెంచడం సామాన్యుల నడ్డి విరవడం అన్నారు దీనితో సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులపై అధిక భారం పడుతుందన్నారు రెండు నెలల క్రితం యుద్ధం ప్రారంభం కాగా యుద్ధం ముగిసిన తర్వాత పెంచడం అన్యాయం అన్నారు ఇజ్రాయిల్ అమెరికా ఇరాన్ తో యుద్ధం చేయడం మూలంగా క్రూడాయిల్ ధర పెరిగిందన్నారు మరి యుద్ధం కంటే ముందు పెట్రోల్ డీజిల్ ధరల రేట్లను ఎందుకు తక్కువ చేయలేదని అన్నారు తెలంగాణ ప్రభుత్వం పై బిజెపి నాయకత్వం ఎన్ని కుట్రలు చేసినా ఇక్కడ చెల్లవని తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఒక పగటి కల అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కార్ రేసింగ్ కేసు ఫోన్ టాపింగ్ కేసులో చట్ట ప్రకారంగా మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావులపై నడుచుకోవడం జరుగుతుందన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ తప్పు చేస్తే జైలుకు పంపించారని అన్నారు ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పారదర్శకంగా నడుస్తుందని అన్నారు వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం సగం వడ్లు కొంటామని చెప్పినప్పటికీ రైతుల దగ్గర నుండి ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు రైతులకు మహిళలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి నాయకులు గంట బుచ్చగౌడ్ మేడిపల్లి రవీందర్ తిరుపతి గౌడ్ శ్రీ పాల్ రెడ్డి.సాయి రెడ్డి గుర్రం రాములు రామ్ చంద్. తదితరులు ఉన్నారు.

# వి ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్




శంకరపట్నం : వాస్తవం

శంకరపట్నం మండలం లో మొలంగూర్ శివారులోని శ్రీలక్ష్మి రైస్ మిల్ ప్రక్కన మైదానంలో ఈనెల 23న వివిఎన్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్టు వెలుగునీడ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మోరె గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మోరె గణేష్ మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వివిఎన్ఆర్ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు వూట్కూరి నరేందర్ రెడ్డి పేరు మీద వివిఎన్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది.మొదటి బహుమతి 20000, రెండవ బహుమతి పదివేల తో పాటు భారీ ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ టోర్నమెంటులో మానకొండూరు నియోజకవర్గం,హుజురాబాద్ నియోజకవర్గం జట్లు పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. టోర్నమెంటులో పాల్గొనే క్రీడ జట్లు ఈనెల 21 లోపు తమ పేర్లు నమోదు చేసుకునేవారు దాసరి శివ స్వామి 9100329475, కోరేపల్లి శివప్రసాద్ 6309467780 లను సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు రాజేష్, కాలేసి కరుణాకర్, ఎలుక పెల్లి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుకి సన్మానం



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమాకమైన మానుక సత్యం ని ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి గంగాధర్, గొట్టె రుక్మిణి, షేక్ ఫిరోజ్ పాషా, నాలుక సత్యం, బాశెట్టి నాగరాజు, అజీమ్ పాషా,కర్రోళ్ల భాస్కర్,నరేష్,బండ నర్సయ్య,గొట్టె శంకరయ్య,గడిపెల్లి ఎల్లయ్య యాదవ్,కుమ్మరి దేవదాసు,పల్లె రవీందర్ రెడ్డి,మనోజ్,దర్ర రవి, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం

## పోటీల్లో సత్తా చాటిన కనగర్తి విద్యార్థిని



వాస్తవం : కోనరావుపేట

16 వ జాతీయస్థాయి ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్ 2026 కోనరావుపేట మండలం కనగర్తి విద్యార్థిని సత్తా చాటింది. 15,16,17 లలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన పుట్ట శరణ్య కాంస్య పతకం సాధించినట్లు సన్రైజ్ తైక్వాండో అకాడమీ కోచ్ మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ....దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొనగా పూంసే విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించిందన్నారు. గతంలో కూడా పలుమార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో శరణ్య సత్తా చాటిందన్నారు.

## ఈతకు బలైన యువకుడు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఆదివారం ఈతకు వెళ్లి ప్రమాద వశాత్తు మృతి చెందిన సంఘటన జరిగింది.గ్రామానికి చెందిన మల్యాల సృజన్ (18) గ్రామ చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించాడు.మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం


# ప్రజలకు రాజకీయ హామీలు కాదు తాగునీరు అందించండి

## ఉన్న సహజవనరులను ఉపయోగించుకోలేని అసమర్థ ప్రభుత్వం : పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రజలకు కావాల్సింది 420 రాజకీయ హామీలు కాదని ప్రాథమిక హక్కుగా ఉన్న తాగునీటిని సక్రమంగా అందించాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల తాగునీటి సమస్యను పట్టించుకోని ప్రభుత్వం కళ్ళు తెరిపించడానికే వాక్ ఫర్ వాటర్ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఆదివారం మణికొండలోని చింత చెట్టు నుండి మర్రిచెట్టు వరకు జరిగిన నీటి కొరకు పాదయాత్రలో స్థానిక నాయకులతో కలిసి కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసమర్థ ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రజలు ఇక్కట్లను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజాధనంతో నిర్మించిన రిజర్వాయర్లను అశ్రద్ధతో వాడుకలోకి తీసుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి సరైన నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ట్యాంకర్ల దోపిడీ కి ప్రజలు బలవుతున్నారని చెప్పారు. పారదర్శకతలేని అధికారులు ఐదు సంవత్సరాల క్రితం నీటి బాకీ బిల్లులను ప్రజలపై పెనాల్టీ లతో రుద్దుతున్నారని మండిపడ్డారు. పక్కనే జంటజలాశయాలు ఉన్నా మణికొండ, నెక్నాంపూర్ ప్రాంత ప్రజలు తాగునీటి సంక్షోభంతో అల్లాడుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని విమర్శించారు. ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వంపై వ్యతిరేకతకు ఈ పాదయాత్రలో పాల్గొన్న ప్రజలే నిదర్శనమని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా నిద్రావస్థలో ఉన్న ప్రభుత్వ పెద్దలు, సంబంధిత అధికారులు మేలుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, అందే లక్ష్మణరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




### శివరాంపల్లి గ్రామంలో

# హిందూ సమ్మేళనం



వాస్తవం : రాజేంద్ర నగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలు, యువత, మహిళలు, సేవా బృందాలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, స్వధర్మ ఆచరణ, సేవా భావం వంటి అంశాలపై ప్రముఖులు ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాధా మనోహర్ దాస్, డా. అన్నదాన సుబ్రహ్మణ్య, ఆశా జోషి హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమం మొత్తం భక్తి భావంతో, క్రమశిక్షణతో కొనసాగింది. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించిందని వక్తలు చెప్పుకొచ్చారు. హిందూ సమాజ పరిరక్షణ, సంస్కృతి అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శివరాంపల్లి గ్రామస్తులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

